అవార్డుల సంబురం

ఫారుఖ్ ఇంజినీర్, రవిశాస్త్రికి లైఫ్‌టైమ్ అవార్డు

హైదరాబాద్‌లో బీసీసీఐ పురస్కారాలు ప్రదానం

హైదరాబాద్, ఆట ప్రతినిధి: భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) వార్షిక అవార్డుల కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. మంగళవారం స్థానిక స్టార్ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో టీమ్‌ఇండియా క్రికెటర్లు తళుక్కుమన్నారు. గత కొన్నేండ్లుగా అంతర్జాతీయ ఫార్మాట్‌లో అదరగొడుతున్న యువ క్రికెటర్ల తోపాటు దేశ క్రికెట్‌కు చేసిన సేవలకు గుర్తింపుగా పలువురిని బోర్డు తగిన రీతిలో సత్కరించింది. ప్రతిష్ఠాత్మక కల్నల్ సీకే నాయుడు లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డులు మాజీ క్రికెటర్లు రవిశాస్త్రి, ఫారుఖ్ ఇంజినీర్‌కు దక్కాయి. 2022-23 ఏడాది పాలీ ఉమిగ్రర్ బెస్ట్ క్రికెటర్ ఆఫ్ ద ఇయర్ అవార్డును శుభ్‌మన్ గిల్ సొంతం చేసుకున్నాడు. బుమ్రా(2021-22), అశ్విన్(2020-21), షమీ(2019-20) అవార్డులు సొంతం చేసుకున్నారు. అత్యుత్తమ మహిళా క్రికెటర్లుగా దీప్తిశర్మ, స్మృతి మందన నిలిచారు.

జోరుగా ప్రాక్టీస్

చెమటోడ్చిన భారత్, ఇంగ్లండ్ క్రికెటర్లు

రేపటి నుంచి ఉప్పల్‌లో తొలి టెస్టు

హైదరాబాద్, ఆట ప్రతినిధి: ఉప్పల్ రాజీవ్ గాంధీ స్టేడియం వేదికగా భారత్, ఇంగ్లండ్ మధ్య తొలి టెస్టు పోరుకు మరికొన్ని గంటల్లో తెరలేవనుంది. ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో భాగంగా మొదటి పోరుకు హైదరాబాద్ ఆతిథ్యమిస్తున్నది. 2018 తర్వాత జరుగుతున్న టెస్టు పోరుపై క్రికెట్ అభిమానుల్లో ఆసక్తి నెలకొన్నది. దీనికి తోడు ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్‌లో కీలకమైన సిరీస్ కావున ఇరు జట్లు పోరును ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నాయి. మంగళవారం స్టేడియంలో ఇరు జట్ల ప్లేయర్లు గంటల కొద్ది నెట్స్‌లో చెమటోడ్చారు. తొలుత ఇంగ్లండ్ ప్లేయర్లు ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొనగా, ఆ తర్వాత టీమ్‌ఇండియా క్రికెటర్లు సన్నాహాలు చేశారు. పిచ్ స్పిన్‌కు అనుకూలించనున్న నేపథ్యంలో నెట్స్‌లో క్రికెటర్లు ఎక్కువగా స్పిన్‌ను ఎలా ఎదుర్కొవాలనే దానిపై ప్రధానంగా దృష్టి పెట్టారు. కెప్టెన్ రోహిత్‌శర్మ చాలా సేపు బ్యాటింగ్ ప్రాక్టీస్ చేశాడు. ఆ తర్వాత మైదానంలో సహచర ప్లేయర్లతో కలిసి వామప్‌లో పాల్గొన్నాడు. స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ గైర్హాజరీలో తుది జట్టు కూర్పుపై ఆసక్తి నెలకొన్నది. ఓపెనర్లుగా యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ ఖరారు కాగా, వన్‌డౌన్‌లో శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్, శ్రేయాస్ అయ్యర్ మిడిలార్డర్ బాధ్యతలను మోయనున్నారు. అయితే త్రోడౌన్స్ వేసే సమయంలో శ్రేయాస్ అయ్యర్‌కు గాయమైంది. నొప్పితో బాధపడిన అయ్యర్ ప్రాక్టీస్‌ను అర్ధాంతరంగా ముగించాడు. గురువారం నాటికి అయ్యర్ అందుబాటులో ఉంటాడా లేడా అన్నది తెలియాల్సి ఉంది. లోకల్ స్టార్ సిరాజ్..సొంతగడ్డపై సత్తా చాటేందుకు తహతహలాడుతున్నాడు.

రాహుల్ కీపర్ కాదు: ద్రవిడ్

ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌లో కేఎల్ రాహుల్ స్పెషలిస్ట్ బ్యాటర్‌గానే బరిలోకి దిగుతాడని.. టీమ్‌ఇండియా హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ స్పష్టం చేశాడు. భారత్, ఇంగ్లండ్ మధ్య గురువారం నుంచి ఉప్పల్ వేదికగా తొలి టెస్టు ప్రారంభం కానుండగా.. ఇరు జట్లు ముమ్మరంగా ప్రాక్టీస్ చేస్తున్నాయి. దక్షిణాఫ్రికా పర్యటనలో రాహుల్ వికెట్ కీపింగ్ బాధ్యతలు నిర్వర్తించిన నేపథ్యంలో మంగళవారం ద్రవిడ్ మాట్లాడుతూ.. 'రాహుల్ వికెట్ కీపర్‌గా ఆడటం లేదు. సుదీర్ఘ సిరీస్ కావడంతో మరో ఇద్దరు వికెట్ కీపర్లను ఎంపిక చేశాం. సఫారీ టూర్‌లో కేఎల్ అద్భుతంగా కీపింగ్ చేశాడు. కానీ ఇప్పుడు స్పెషలిస్ట్ బ్యాటర్‌గానే ఆడుతాడు'అని ద్రవిడ్ పేర్కొన్నాడు. దీంతో తెలుగు ఆటగాడు శ్రీకర్ భరత్, ధ్రువ్ జురేల్‌లో ఒకరికి తుది జట్టులో చోటు దక్కనుంది.

ఆస్ట్రేలియా ఓపెన్ గ్రాండ్‌స్లామ్

గాఫ్ గర్జన

సెమీస్‌లో అమెరికా యంగ్‌స్టర్ • జొకో, సిన్నెర్ ముందంజ

అమెరికా యువ కెరటం కోకో గాఫ్.. ఆస్ట్రేలియా ఓపెన్ గ్రాండ్‌స్లామ్ సెమీఫైనల్‌కు చేరింది. హోరాహోరీగా సాగిన క్వార్టర్ ఫైనల్లో కోస్త్యుక్‌పై విజయం సాధించిన గాఫ్.. సెమీస్‌లో రెండో సీడ్ సబలెంకతో అమీతుమీ తేల్చుకోనుంది. ఇక పురుషుల సింగిల్స్‌లో ప్రపంచ నంబర్‌వన్ నొవాక్ జొకోవిచ్ రికార్డు స్థాయిలో 11వ సారి ఆస్ట్రేలియా ఓపెన్ సెమీఫైనల్‌కు చేరాడు. గతంలో సెమీస్‌కు చేరిన పదిసార్లు.. ఫైనల్లో అడుగుపెట్టడంతో పాటు టైటిల్ నెగ్గిన జొకోవిచ్.. ఈసారి కూడా సేమ్ సీన్ రిపీట్ చేసేందుకు తహతహలాడుతున్నాడు.

మెల్‌బోర్న్: సీజన్ ఆరంభ గ్రాండ్‌స్లామ్ టోర్నీ.. ఆస్ట్రేలియా ఓపెన్‌లో అమెరికా యంగ్ ప్లేయర్ నాలుగో సీడ్ కోకో గాఫ్ సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది. మంగళవారం జరిగిన మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో గాఫ్ 7-6 (8/6), 6-7 (3/7), 6-2తో కోస్త్యుక్‌పై విజయం సాధించింది. తొలి రెండు సెట్‌లలో ఇరువురు ప్లేయర్లు కొదమ సింహాల్లో పోరాడటంతో.. మ్యాచ్ రసవత్తరంగా సాగింది. మూడు గంటలా 8 నిమిషాల పాటు సాగిన పోరులో 17 విన్నర్లు కొట్టిన గాఫ్.. 51 అనవసర తప్పిదాలు చేయగా.. 39 విన్నర్లు బాదిన కోస్త్యుక్ 8 డబుల్ ఫాల్ట్స్ చేసింది. నిరుడు యూఎస్ ఓపెన్ గెలిచిన తర్వాత గాఫ్‌కు గ్రాండ్ స్లామ్ టోర్నీల్లో ఇది వరుసగా 12వ విజయం కావడం విశేషం. మరో క్వార్టర్ ఫైనల్లో రెండో సీడ్ సబలెంక 6-2, 6-3తో తొమ్మిదో సీడ్ క్రెజికోవాపై విజయం సాధించింది. సెమీస్‌లో డిఫెండింగ్ చాంపియన్ సబలెంకతో గాఫ్ అమీతుమీ తేల్చుకోనుంది.

జొకో 11వ సారి..

ఆస్ట్రేలియా ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీని పెట్టని కోటలా మార్చుకున్న సెర్బియా వీరుడు నొవాక్ జొకోవిచ్.. రికార్డు స్థాయిలో 11వ సారి సెమీఫైనల్‌కు చేరాడు. మంగళవారం జరిగిన పురుషుల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో టాప్ సీడ్ జొకోవిచ్ 7-6 (7/3), 4-6, 6-2, 6-3తో 12వ సీడ్ ఫ్రిట్జ్‌పై గెలుపొందాడు. గతంలో ఈ టోర్నీలో 10 సార్లు సెమీస్ చేరిన జొకో.. ఆ పది సార్లు టైటిల్ ఖాతాలో వేసుకున్నాడు. ఆస్ట్రేలియా ఓపెన్‌లో క్వార్టర్ ఫైనల్ దాటిన తర్వాత జొకోవిచ్ ఒక్క మ్యాచ్ కూడా ఓడకపోవడం విశేషం. ఓవరాల్‌గా జొకోకు ఇది 48వ గ్రాండ్‌స్లామ్ సెమీఫైనల్ కావడం గమనార్హం. 3 గంటలా 45 నిమిషాల పాటు సాగిన పోరులో.. తొలి సెట్ గంటన్నర పాటు సాగింది. తాజా టోర్నీలో ఇదే సుదీర్ఘ సెట్ కాగా.. టైబ్రేకర్‌లో జొకో ముందంజ వేశాడు. ఇక రెండో సెట్‌లో రెట్టించిన ఉత్సాహంతో చెలరేగిపోయిన ఫ్రిట్జ్.. పదునైన సర్వీస్‌లకు తోడు బలమైన బ్యాక్ హ్యాండ్ షాట్లతో జొకోవిచ్‌ను నిలువరించాడు. అయితే ఆ తర్వాత తేరుకున్న నొవాక్.. వరుసగా రెండు సెట్లు గెలిచి మ్యాచ్‌ను కైవసం చేసుకున్నాడు. 16 ఏస్‌లు బాదిన జొకో.. 63 విన్నర్లు సంధిస్తే.. 20 ఏస్‌లు కొట్టిన ఫ్రిట్జ్ 52 విన్నర్లకే పరిమితమయ్యాడు. మరో క్వార్టర్ ఫైనల్లో నాలుగో సీడ్ సిన్నెర్ 6-4, 7-6 (7/5), 6-3తో ఐదో సీడ్ రుబ్లెవ్‌పై గెలుపొందాడు. సెమీఫైనల్లో సిన్నెర్‌తో జొకోవిచ్ తలపడనున్నాడు.

ఐసీసీ వన్డే సారథిగా రోహిత్‌శర్మ

ఆరుగురు భారత ప్లేయర్లకు చోటు

దుబాయ్: నిరుడు అద్వితీయ ప్రదర్శన కనబర్చిన భారత కెప్టెన్ రోహిత్ శర్మ.. ఐసీసీ 'వన్డే టీమ్ ఆఫ్ ది ఇయర్'కు సారథిగా ఎంపికయ్యాడు. స్వదేశంలో జరిగిన వన్డే వరల్డ్‌కప్‌లో సత్తా చాటిన టీమ్‌ఇండియా.. ఫైనల్లో ఆస్ట్రేలియా చేతిలో ఓడి రన్నరప్‌తో సరిపెట్టుకోగా.. ఆరుగురు భారత ప్లేయర్లకు ఈ జట్టులో చోటు దక్కింది. రోహిత్‌తో పాటు కోహ్లీ, గిల్, కుల్దీప్, షమీ, సిరాజ్ వన్డే టీమ్ ఆఫ్ ది ఇయర్‌కు ఎంపికయ్యారు. ఇక ఐసీసీ టెస్టు టీమ్ ఆఫ్ ది ఇయర్‌లో భారత్ నుంచి రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా చోటు దక్కించుకున్నారు. ఈ జట్టుకు కమిన్స్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు.

సాత్విక్ జోడీ @ 1

దుబాయ్: భారత స్టార్ షట్లర్లు సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి.. ప్రపంచ నంబర్‌వన్ ర్యాంక్ కైవసం చేసుకున్నారు. ఇటీవలి కాలంలో నిలకడగా రాణిస్తున్న ఈ జంట మంగళవారం బీడబ్ల్యూఎఫ్ ప్రకటించిన డబుల్స్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానం చేజిక్కించుకుంది. ఈ సీజన్‌లో ఆడిన రెండు టోర్నీ (మలేషియా ఓపెన్, ఇండియా ఓపెన్)ల్లో రన్నరప్‌గా నిలిచిన ఈ జంట ఏడాదిన్నర తర్వాత తిరిగి టాప్‌కు చేరింది. సింగిల్స్‌లో ప్రణయ్ 8వ ర్యాంక్ దక్కించుకోగా.. లక్ష్యసేన్ 19వ స్థానంలో నిలిచాడు.

ఆశీర్వాద్, నిశిక పతక జోరు

ఖేలో ఇండియా యూత్ గేమ్స్

హైదరాబాద్, ఆట ప్రతినిధి: చెన్నై వేదికగా జరుగుతున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో తెలంగాణ యువ షూటర్లు ఆశీర్వాద్ సక్సేనా, నిశిక అగర్వాల్ పతక జోరు కొనసాగుతున్నది. మంగళవారం జరిగిన పురుషుల జూనియర్ షూటింగ్ 10కి.మీ స్ప్రింట్ ఈవెంట్‌లో ఆశీర్వాద్ 14.40.13 టైమింగ్‌తో పసిడి పతకం ఒడిసిపట్టుకున్నాడు. మహిళల ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్ టేబుల్ వాల్ట్ ఈవెంటో నిశిక అగర్వాల్ స్వర్ణంతో మెరిసింది.

This Republic Day, enjoy the power of unbeatable celebratory benefits. Book your favorite Kia today and let the celebrations begin.

Exclusive ownership benefits for the Carens* up to ₹61 000
Special Benefits up to ₹42 000 | Accessories up to ₹19 000

Exclusive ownership benefits for the Seltos*
Special Benefits up to ₹40 000

Enjoy unbeatable exchange & finance benefits
New car with old EMI** packaged exchange deal on new car
Car evaluation at your convenience
Complimentary evaluation of your old car with assured gift
Best price for your old car
Complete assurance of your car going into the right hands
Zero down payment# Nil processing/ prepayment charges

Book a Kia at the weekend festival from 26th - 28th Jan 2024 to avail our best offers.
Additional benefits for select corporates. Kia cars are now available through Canteen Stores Department (CSD).

For more information, visit our dealership or contact: 1800 108 5000 | www.kia.com/in | Book Kia | 093195 91407 | kiacare@kiaindia.net | Look for "Kia India"

Terms & condition apply. *Offers are at the sole discretion of dealership applicable only on select 2023 models. **Depending on the old car age & quality, old car price to be considered as down payment. Balance will be converted into EMI for full tenure, combined with finance & insurance benefits. #With select partners banks only. The product shown is for representation purposes only. Actual features, colors, and specifications may not be part of standard fitment and may vary. Kia India Pvt. Ltd. reserves the right to make any changes with respect to the trims, colors, specifications, and other details of any model as mentioned or to modify/discontinue any offer/scheme/service without prior notice. These are meant to keep you safe on the roads. Visit your nearest Kia dealership for more details. Kia urges you to follow traffic rules. Offer applicable only in Andhra Pradesh & Telangana.

Automotive Kia
Kondapur Tel: 6309908117 | Nagole Tel: 6309908118 | Secunderabad Tel: 7995999146

Car Kia
Gachibowli Tel: 7799906846 | Jubilee Hills Tel: 7997858880

Malik Kia
Kukatpally Tel: 7399346666

Printed and Published by **Damodar Rao Divakonda**, on behalf of Telangana Publications Pvt Ltd, Printed at Telangana Publications Pvt. Ltd, S.No. 437, Near Velama Kalyana Mandapam, Devera Yanjaal, Shamirpet Mandal, Dist: Medchal - 500 078.
Published At Telangana Publications Pvt Ltd. 8-2-603/1/7,8,9. Krishnapuram, Road No.10, Banjara Hills, Hyderabad, 500 034, Telangana State. Editor: **Thigulla Krishna Murthy.** Ph: +91 40 2329 1999, Fax: +91 40 2333 4242, 040-23291118, Toll Free: 1800 425 3666. RNI No. TELTEL/2011/37693.